నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
17 జనవరి 2024
పేజీలు 8

## లబానీ రే

ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ లబానీ రే కు 'ఐజీయూ–అనీ తల్వానీ' స్మారక పురస్కారం డిసెంబర్ 5న లభించింది. భూ అంతర్నిర్మాణం, జియోథర్మల్ మాడలింగ్ రంగంలో ఆమె చేసిన పరిశోధనలకు ఈ అవార్డు దక్కింది. అధిక ఉష్ణోగ్రతల వద్ద శిలల ఉష్ణ వాహకతను కొలవడానికి ఆమె ఎన్‌జీఆర్ఐలో ప్రత్యేక ల్యాబొరేటరీని ఏర్పాటు చేశారు.

## మ్యాట్–2024

**మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాట్–2024 నోటిఫికేషన్‌ను ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) విడుదల చేసింది.**

- **పరీక్ష పేరు:** మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాట్)–ఫిబ్రవరి 2024
- **కోర్సులు:** ఎంబీఏ, పీజీడీఎం తదితరాలు
- **అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **పరీక్ష విధానం:** పేపర్ బేస్డ్ టెస్ట్, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఇంటర్నెట్ బేస్డ్ టెస్ట్ ద్వారా

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** ఫిబ్రవరి 20 (పేపర్ బేస్డ్ టెస్ట్), సీబీటీ టెస్ట్‌కు మార్చి 5

**వెబ్‌సైట్:** https://mat.aima.in

## బీసీ స్టడీ సర్కిల్స్‌లో ఉచిత కోచింగ్


**తెలంగాణలోని బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని బీసీ స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్స్ ఉచిత కోచింగ్ ప్రకటన విడుదలైంది.**

- **కోచింగ్:** గ్రూప్–1, 2, 3, 4 పరీక్షల కోసం ఉచిత ఫౌండేషన్ కోర్సు
- **అర్హతలు:** పది, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి.

**శిక్షణ కాలవ్యవధి:** 100 రోజులు

- **ఎంపిక:** డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా, సీట్ల లభ్యత, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా
- ఎంపికైన అభ్యర్థులకు కోచింగ్‌తోపాటు ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జనవరి 23– 25 మధ్య చేస్తారు
- **శిక్షణ ప్రారంభం:** ఫిబ్రవరి 1
- **వివరాల కోసం వెబ్‌సైట్:**

https://studycircle.cgg.gov.in/tsbcw చూడవచ్చు.




## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు

**యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఏవో పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

**మొత్తం ఖాళీలు:** 250

**కేటగిరీల వారీగా ఖాళీలు:** ఎస్సీ–37, ఎస్టీ–20, ఓబీసీ–67, ఈడబ్ల్యూఎస్–24, జనరల్–102 (వీటిలో పీహెచ్‌సీలకు 15 పోస్టులు కేటాయించారు)

**పోస్టు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (స్కేల్–1)

**జీతభత్యాలు:** బేసిక్ పే రూ.50,2925–96,765తోపాటు వర్తించే అన్ని రకాల అలవెన్సులను కంపెనీ ఇస్తుంది. ప్రారంభంలో గ్రాస్ పే సుమారు రూ.88 వేల వరకు వస్తాయి.

**అర్హతలు:** 2023, డిసెంబర్ 31 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి.

**వయస్సు:** 2023, డిసెంబర్ 31 నాటికి 21– 30 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 1994, జనవరి 1 – 2002, డిసెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలి.

**నోట్:** ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం**

- ఆన్‌లైన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ ద్వారా

**ఆన్‌లైన్ ఎగ్జామ్**

- ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఇస్తారు




- మొత్తం 200 ప్రశ్నలు. 200 మార్కులు
- పరీక్షలో రీజనింగ్– 50, ఇంగ్లిష్ లాంగ్వేజ్–40, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్–50, జనరల్ అవేర్‌నెస్ (ఫైనాన్షియల్ సెక్టార్ ప్రధానంగా)–40, కంప్యూటర్ లిటరసీ–20 ప్రశ్నలు ఇస్తారు
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/4 మార్కులు కోత విధిస్తారు

**ఇంటర్వ్యూ**

- ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో వచ్చిన స్కోర్ ఆధారంగా ఒక్కో పోస్టుకు ముగ్గురిని ఇంటర్వ్యూకు పిలుస్తారు
- తుది ఎంపిక ఆన్‌లైన్ ఎగ్జామ్+ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా చేస్తారు

**ప్రొబేషనరీ పీరియడ్**

- ఎంపికైన అభ్యర్థులకు ఏడాది పాటు ప్రొబేషనరీ పీరియడ్ ఉంటుంది. దీనితోపాటు కంపెనీలో ఐదేండ్లు (ప్రొబేషనరీ పీరియడ్‌తో కలుపుకొని) పనిచేస్తామని గ్యారెంటీ బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది.
- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్/రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, ఖమ్మం

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** జనవరి 23

**ఫీజు చెల్లించడానికి చివరితేదీ:** జనవరి 23

**ఆన్‌లైన్ టెస్ట్:** ఫిబ్రవరిలో ఉంటుంది

**పరీక్ష ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, పీఎస్‌జీఐ ఎంప్లాయీస్‌కు రూ. 250, మిగిలిన అందరికీ రూ.1000/-

**పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:**
https://uiic.co.in చూడవచ్చు

## ఎన్‌టీపీసీలో పీజీడీఎం

**నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ) స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో కింది ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**

**ప్రోగ్రామ్:**

- పీజీడీఎం (ఎనర్జీ మేనేజ్‌మెంట్)
- **కోర్సు కాలవ్యవధి:** రెండేండ్లు
- **కోర్సు:** పీజీడీఎం ఎగ్జిక్యూటివ్
- **కాలవ్యవధి:** 18 నెలలు
- **అర్హతలు:** డిగ్రీ, క్యాట్/ఎక్స్‌ఏటీ, జీమ్యాట్, ఇతర మేనేజ్‌మెంట్ కోర్సు ప్రవేశ పరీక్ష స్కోర్ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://nsb.ac.in

## గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు

**తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ పరిధిలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **ప్రవేశాలు కల్పించే తరగతి:** ఇంటర్ మొదటి సంవత్సరం
- మొత్తం సీట్ల సంఖ్య: 1140
- దీనిలో బాలురు–660, బాలికలు–480
- బోధనా మాధ్యమం: ఇంగ్లిష్

**నోట్:** మొత్తం సీట్లను ఎస్టీ అభ్యర్థులకు కేటాయించారు

**అర్హతలు:** మార్చి 2024లో పదోతరగతి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

- తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణ ప్రాంతాలు అయితే రూ. రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతం అయితే లక్షన్నర మించరాదు

**వయస్సు:** 2024, ఆగస్టు 31 నాటికి 19 ఏండ్లు మించరాదు

**ఎంపిక:** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్– 2024

**ప్రవేశాలు కల్పించే కాలేజీలు**

- రాజేంద్రనగర్, వరంగల్, ఖమ్మం, పరిగి, యూకుబ్‌పురా (వరంగల్), వనపర్తి, నర్సాపూర్ (మెదక్), దేవరకొండ, మిర్యాలగూడ, దమ్మపేట, కల్వకుర్తి, హుస్నాబాద్, కేఎస్‌డీ సైట్

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** ఫిబ్రవరి 5

**వెబ్‌సైట్:** https://ttwreiscoe.cgg.gov.in

## ఎన్ఎల్ఎస్‌యూలో ఎల్ఎల్‌బీ

**బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్‌యూ)లో కింది కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

**కోర్సు:** ఎల్ఎల్‌బీ (ఆనర్స్)

**కోర్సు కాలవ్యవధి:** మూడేండ్లు

**సీట్ల సంఖ్య:** 120

**అర్హతలు:** కనీసం 45 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

**ఎంపిక:** నేషనల్ లా స్కూల్స్ అడ్మిషన్స్ టెస్ట్ ఆధారంగా

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** ఫిబ్రవరి 24

**ప్రవేశ పరీక్ష తేదీ:** మార్చి 17

**వెబ్‌సైట్:** https://www. nls.ac.in/ programme/ 3-year-llb-hons/




## ఐఐఎంలో డాక్టోరల్ ప్రోగ్రామ్

బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో కింది ప్రోగ్రామ్‌లో ప్రకటన విడుదలైంది.

- **ప్రోగ్రామ్:** డాక్టోరల్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్
- **విభాగాలు:** ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, డెసిషన్ సైన్సెస్, ఎకనామిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మార్కెటింగ్ ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ పాలసీ, స్ట్రాటజీ
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ లేదా సీఏ/ఐసీడబ్ల్యూ, సీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
- **ప్రోగ్రామ్ కాలవ్యవధి:** గరిష్ఠంగా ఐదేండ్లు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 25
- **వెబ్‌సైట్:** https://www.iimb.ac.in/doctoral-programme-admission